# సంక్షేమ పథకాల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలి

**పీఎం కూసుమ్ పథకం లో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు అనువైన భూములు గుర్తించాలి.**

**వేసవిలో త్రాగునీటి కొరత రాకుండా తగిన చర్యలు చేపట్టాలి.**

**క్షేత్రస్థాయిలో ప్రజలకు అవసరమైన మొక్కలను నాటాలి**

**జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 29: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు సంబంధిత అధికారులతో సంక్షేమ పథకాల అమలు, పీఎం కూసుమ్ పథకం, వేసవిలో నీటి కొరత రాకుండా తీసుకోవాల్సిన చర్యలు ప్లాంటేషన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల దరఖాస్తుల ఆన్లైన్ లో ఇంకా నమోదు పూర్తి కానటువంటి గ్రామాల దరఖాస్తులను రేపు ఉదయం లోగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. చర్ల 23, దుమ్ముగూడెం 23, అశ్వాపురం 3, మణుగూరు లో 7 మరియు బూర్గంపాడు లో 1 దరఖాస్తులు ఆన్లైన్ చేయవలసి ఉందని వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో కొత్తగా వచ్చిన 3403 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పని దినాల కంటే ఎక్కువ ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఈ దరఖాస్తులను ఈనెల 31 తారీకు లోపు పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తప్పుగా బ్యాంక్ అకౌంట్ లో నమోదైనటువంటి 29 దరఖాస్తులను వెంటనే సరైన బ్యాంక్ అకౌంట్ నెంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు.

కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలు మరియు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. ఆ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా అర్హులకు డిజిటల్ రేషన్ కార్డ్ మంజూరు చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తును క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పీఎం కూసుమ్ పథకం అమలులో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రతి మండలంలో సబ్ స్టేషన్ వివరాలను తాసిల్దారులకు తెలియజేయడం ద్వారా వారు ఆ సబ్ స్టేషన్ కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి. పీఎం కూసుమ్ పథకం క్రింద సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుందని, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ స్థాపన చేయడం వలన 90 శాతం సబ్సిడీ వస్తుందని కలెక్టర్ తెలిపారు. 3 కోట్ల పెట్టుబడిలో 90 శాతం రాయితీ వస్తుందని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణ ద్వారా సంవత్సరానికి 50 లక్షల ఆదాయం మహిళా సమాఖ్య కు వస్తుందని తెలిపారు. ఏపీవోలు ఆసక్తి గల మహిళా సమాఖ్య సంఘాలను గుర్తించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఒక సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పవర్ ప్లాంట్ స్థాపనకు మన జిల్లాకు 150 ఎకరాల లక్ష్యం ఇచ్చిందని తెలిపారు.

వేసవిలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పంచాయతీ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లభ్యత, నీటి సరఫరా లో సమస్యలను గుర్తించి పది రోజుల్లోగా సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. గుత్తి కోయిల ఆవాసాలను, గిరిజన గూడెం లను ప్రత్యేకంగా గుర్తించడం ద్వారా వారికి త్రాగునీటి కొరత రాకుండా సోలార్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. హరితహారం లో నాటే మొక్కలు ప్లాంటేషన్ లక్ష్యాలు సాధించిన ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేటటువంటి మొక్కల ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్ప, ముష్టి గింజలు, తంగేడు, మునగ, సుబాబులు, సిస్సు ,టకొమో మందారం తదితర మొక్కలను నాటడం ద్వారా గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్లాంటేషన్ లో ఎదిగిన మొక్కలను వెంటనే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో నాటాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, ఎల్ డి ఎం రామిరెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,సెర్ప్ పిడి నీలేష్, అడిషనల్ డిఆర్డిఓ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమం నిర్వహించిన ఆర్టీవో అధికారులు

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 29: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో జాతీయ భద్రత వారోత్సవాలు మాసోత్సవం - 2025 లో భాగంగా సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమం ద్వారా ఆర్టీవో అధికారులు ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.శ్రీనివాస్,డిఎస్పి అడ్లూరి రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పెరుగుతున్న జనాభాలో వాహనాల ప్రమాదాలు ఎక్కువయ్యాయని వాటిని నివారించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ ప్రమాదాల నివారణకు తమ వంతు కూడా కృషి చేయాలని ఎప్పటినుంచో సూచనలు చేస్తున్నప్పటికి వాటిని విస్మరిస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారని అన్నారు. ఈ ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నామై రోడ్డున పడుతున్నాయని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన వాహన ప్రమాదాలలో ఆర్టీసీ బస్సు ప్రమాదాలు,స్కూల్ బస్సు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ ప్రమాదాలు నివారించాలంటే సెల్ ఫోన్ మాట్లాడుతూ..... వాహనాలు నడపరాదని,నిద్రలేమి వల్ల వాహనాలు నడప రాదని డ్రైవర్లకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,మైనర్లకు వాహనాలు నడపమని ఇవ్వరాదని అన్నారు. ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని వాహనదారులకు,డ్రైవర్లకు, ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ కుమార్,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, అభిలాష్,షేక్ రియాజ్, కానిస్టేబుళ్లు రవి,గిరీష్ కుమార్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, వాహనాల డ్రైవర్లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ నిరంజన్ రెడ్డిని సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 29: జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని మెటుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కి కేంద్ర ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక అయిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,యండి జాఫర్,మిట్టపెల్లి రాజేందర్,ఏడ్ల రాజు,గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటూర్ సోలార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 29 (జడ్చర్ల )నవాబ్ పేట. మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామ సమీపంలో ఉన్న సోలార్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో సేమ్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఇప్పటూరు గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జనరల్ మెడిసిన్ డాక్టర్ లతో పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటూరు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన చౌటపల్లి గోపోన్పల్లి మల్లారెడ్డిపల్లి చెన్నారెడ్డిపల్లి కారూరు లోకి రేవు కూచూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని సూచించారు.పై గ్రామాలలో నాలుగు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు .ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని పలు రోగాలతో బాధపడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సోలార్ యాజమాన్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జయరాం నాయక్ హాజరై ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సోలార్ సేంబ్క్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన గ్రామ నాయకులు అబ్దుల్లా సురేష్ రవి కిరణ్ మాదవులు తదితరులు పాల్గొన్నారు.



## మెటుపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 29: మెటుపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెటుపల్లి మిని స్టేడియం డంపింగ్ యార్డ్ స్మశాన వాటికలను సందర్శించారు. మిని స్టేడియంలో నిలిచిపోయిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ త్వరగా ప్రారంభించమని ఆదేశించారు. శ్మశాన వాటికలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి నిత్యం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందిచే సమావేశం నిర్వహించి మున్సిపల్ లో జరుగుతున్న పనుల వివరాలు రిపోర్ట్ లను విభాగాల వారీగా పరిశీలించి తగు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మార్వో,శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ టి మోహన్,డి ఇ ఇ నాగేశ్వర్ రావు,టి పి ఓ రాజేంద్ర ప్రసాద్,మీర్జా అజ్మతుల్లా బెగ్, రత్నాకర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు వర్ధన్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించుకోవాలి



ఇబ్రహీంపట్నం.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 29: జగిత్యాల్ జిల్లా మెటుపల్లి డివిజన్ ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 1మండల కేంద్రాలతో పాటు మండలాల్లోని అన్ని గ్రామాలలో ఈనెల 1వ తేదీ సోమవారం మండలంలోని గ్రామ పద్మశాలి సంఘల సభ్యులు మార్కండేయ జయంతి సందర్భంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పద్మశాలి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు చాట్ల గణేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... పద్మశాలి ఐక్యత మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించి ఇబ్రహీంపట్నం మండల గ్రామాల్లో పద్మశాలి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గం సభ్యులు కంఠం రాజ్ కుమార్,బుస రమేష్,ఉడుత రాజు,గంగాధర్ మారుతి,శ్రీధర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గుట్టు చప్పుడు కాకుండా ఇసుక రవాణా

**తరలిస్తున్న లారీలపై మైనింగ్ అధికారులు పోలీసులు ఎట్టకేలకు దృష్టి**

**కొమురం భీమ్ జిల్లా లో ఇసుక దందా....**



కొమురం భీమ్ జిల్లా కేరమేరి (వాయిస్ టుడే) : కొమరం భీం జిల్లా కెరమెరి మండలంలో నమ్మదగిన సమాచారం మేరకు మైనింగ్ శాఖ అధికారులు పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలను బుధవారం జిల్లా మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. జిల్లా మైనింగ్ అధికారి గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన నుంచి ఆదిలాబాద్ అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసుల సహాకారంతో తనిఖీలు చేశామన్నారు. కెరమెరి వద్ద 4 లారీలతో పాటు 3 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. సుమారు 300 టన్నుల ఇసుక పట్టుబడిందన్నారు. ప్రతి లారీల సుమారు 60 టన్నులకు ఇసుకను తరలిస్తూ రవాణా నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని,మరోవైపు ఇసుక అక్రమాలకు కేంద్ర బిందువుగా జిల్లాలోని రెబ్బెన మండలం లోని రాళ్లపేట వంకులం రైల్వే ట్రాక్ ప్రాంతాలు ఇసుక మాఫియాకు అడ్డాగా మారాయి. కొమురంభీమ్ జిల్లాలోని రెబ్బన, కాగజనగర్ మండల పరిధిలో చీకటి దందాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. పెద్ద వాగు, రాసపల్లి వాగు, రాళ్ళ పేట వంకులం దగ్గర పెద్ద వాగు పరిసర ప్రాంతాలైన వంకులం , రెబ్బన, రాసపల్లి గ్రామాలు అక్రమార్కులకు ఆదాయ వనరులుగా మారాయి. రాత్రయితే చాలు ఇష్టారాజ్యంగా ఇసుకను తరలిస్తూ సహజ సంపదను కొల్లగొడుతున్నారు. పర్మీషన్ లేకున్నా ఇసుక తరలిస్తున్నారని ప్రశ్నిస్తే అధికారుల అండదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండంటూ ఎదురుదాడికి దిగుతున్నారు.. లారీలు ఎక్కడివి.. ఇసుక అక్రమంగా లోడింగ్ ఎక్కడ..? అనే విషయంపై పోలీసులు నిఘా పెట్టి దర్యాప్తు కొనసాగిస్తే అక్రమ దందా బయటపడే అవకాశం ఉంది. దర్యాప్తు కొనసాగిస్తారా లేదా వేచి చూడాలి...



## శ్రీనివాసరావుకు సన్మానం

కోదాడ ,జనవరి 29(వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు గా ఎన్నికయిన సేకు శ్రీనివాసరావు ను బుధవారం నాడు యం.యస్ జూనియర్ కళాశాల లో అభినందించి, శాలువాతో సన్మానించిన కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి,యం యస్ జూనియర్ ,శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు ప్రసాద్,గంగాధర్ రావు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలల సీ ఈ వో గా బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ వాసవి క్లబ్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని,సామాజిక సేవ లో వాసవి క్లబ్ ను ముందంజలో ఉంచి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీర స్వామి,శ్రీనివాస రావు, వెంకటరెడ్డి,సునీత, బాల కృష్ణ,ఇనుద్దీన్,రహీమ్ లు పాల్గొన్నారు.





## లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుందాం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిములు**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జనవరి 29 : జడ్చర్లబీ నవాబుపేట్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని టీఆరెస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తల ఐక్యత సమన్వయంతో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అధికారులను నిలదీస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా కలిసికట్టుగా ప్రతి ఊరులో టిఆర్ఎస్ కార్యకర్తలకు పని విధానంపై సంతృప్తి చెందారు .వచ్చే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది గెలుపు కోసం ఐక్యతతో పనిచేసి సర్పంచ్లు ఎంపిటిసిలను గెలిపించుకొని మండలంలో టిఆర్ఎస్ పార్టీ పవర్ ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు.మండల స్థాయి అధికారుల పని విధానంపై టిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు బీఆరెస్ పార్టీ కార్యకర్తల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన మండల నాయకుల ఆధ్వర్యంలో నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలు అలా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు జిల్లా మాజీ మంత్రి టిఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రము లో భారీ ఎత్తున రక్తదానానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గం నాయకులు రఘుపతి రెడ్డి పిట్టల మురలి నాగిరెడ్డి మాజీ ఎంపీపీ అనంతయ్య శ్రీనివాస్ ప్రతాప్ గోపాల్ గౌడ్, గండు చెన్నయ్య యాదయ్య యాదవ్ కావలి సత్యం పాశం కృష్ణయ్య అబ్దుల్లా తాహిర్ చందర్ నాయక్ మెండె అంజయ్య లక్ష్మయ్య బోర్బండి శ్రీనివాస్ శ్రీనివాస్ అబ్దుల్ అలీ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మాఘ అమావాస్య జాతర



ముస్తాబాద్/రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే/ మెంగని రాజు/ జనవరి, 29: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో మాఘ అమావాస్య పురస్కరించుకొని అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు జరిగాయి. ముస్తాబాద్ పట్టణంలో శ్రీ స్వయంభూ వెంకటేశ్వర స్వామి బోరు వద్ద జాతర ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ముస్తాబాద్ మండల కేంద్రంలో పూర వీధుల వెంబడి స్వామివారిని ఎడ్లబండి పై ఊరేగించారు. మొర్రాయిపల్లిలో బుగ్గరాముల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర మహోత్సవాలు నిర్వహించారు.